

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 04, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


### గర్భిణీల్లో పోషకాహారంతోనే..

## రక్తహీనతకు అడ్డుకట్ట





నల్లగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్ : గర్భదారణ సమయంలో పెరుగు తున్న పిండానికి, తల్లికి తగినన్ని పోషకాలు, ప్రాణవాయువు అందిం చడానికి అధిక రక్త ఉత్పత్తి అవస రం. రక్త కణాలను ఉత్పత్తి చేయడానికి అధిక శాతంలో ఇనుము,ఇతర పోషకాలు అవసరమవుతాయి. గర్భందాల్చాక శరీరంలో వచ్చే మార్పుల కు అనుగుణంగా రక్తహీనత ఏర్పడుతుంది. ఈ పరిస్థితి సాధారణమే అయినా కొన్ని సార్లు జఠిలంగా మారి గర్భిణికి ప్రాణాంతకంగా మారు తుంది. అప్రమత్తంగా లేకుంటే ముప్పు తప్పదని వైద్యులు చెబుతున్నారు.

**లక్షణాలు ఇవే...**

సాధారణంగా ఇనుము తక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం, రుతుచక్రం, గర్భధారణ ముందు అధిక రక్తస్రావం కారణంగా గర్భిణుల్లో రక్తహీనత సమస్య ఏర్పడుతుంది.రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి 10-11గ్రా/డీఎల్ కన్నా తక్కువగా ఉంటే రక్తహీనతగా నిర్ధారిస్తారు. తద్వారా నీరసం, అలసట, మైకం, ఏకాగ్రతలో అసమర్థత, పెదవులు, నాలుక, చర్మం, గోళ్లు పాలిపోవడం, చేతులు, కాళ్లు చల్లబడటం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు వెలుగు చూస్తాయి. హృదయ స్పందనలో తేడా వస్తుంది.

**ఆహారంలో మార్పుతోనే...**

ఇనుము అధికంగా ఉండే లీన్ రెడ్ మీట్, పౌల్ట్రీ సంబంధిత, చేపలు, ముదురు ఆకుపచ్చ కూరగాయలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తు న్నారు. ఐరన్ ఫోర్టిఫైడ్ తృణధాన్యాలు తీసుకోవాలి.నిపుణుల సలహాతో ఇనుము, ఫోలేట్, విటమిన్ బీ12 సప్లిమెంట్ తీసుకోవడం మేలని వైద్యులు చెబుతున్నారు. పుచ్చకాయ,జామకాయ రెండు కలిపి చేసిన రసాన్ని తాగితే రక్తహీనత నుంచి బయటపడొచ్చు. ఇందులో విటమిస్ సి,ఐరన్ పుష్కలంగా ఉంటాయి.రోజు ఒక యాపిల్ తినాలి. పాలకూర, క్యారెట్ జ్యూస్‌లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది.ప్రాథమిక స్థాయిలో జాగ్రత్తపడాలి గర్భిణులు ప్రాథమిక స్థాయిలోనే రక్తపరీక్షల ద్వారా ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి. పోషకాహారం తీసుకోవాలి. తద్వారా శిశువు ఎదుగుదలకు ఏ ఇబ్బంది ఉండదు. లేకుంటే ప్రసవ సమయంలో రక్తం లేక తీవ్ర అనర్థాలకు దారి తీసే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

## మహిళలకు ఆదాయం కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మహిళలకు ఆదాయం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి మోడల్ సీఎస్‌సి, ఐసీటి సెంటర్లను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రారంభించడం జరిగింది. గ్రామీణ మహిళలను గ్రామ స్థాయి వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు తోడ్పడుతుంది అన్నారు. డిజిటల్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, విద్య, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ వంటి సేవలు అందించడంతోపాటీ.. మహిళలకు రుణ సాయం, వ్యాపార అవకాశాలు కల్పించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించ బడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, సిఎస్‌సి వైస్ ప్రెసిడెంట్ స్టేట్ హెడ్ విగ్నేష్ సొర్న మోహన్, సిఎస్‌సి రాష్ట కో ఆర్డినేటర్ కె.సునీల్ రెడ్డి, జిల్లా మేనేజర్ బుగ్గ శ్రీధర్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్


వివరాలు 8లో


### జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయక విగ్రహానికి

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభాయాత్ర శాంతియుతంగా కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఘనంగా నిర్వహించుకావాలని అన్నారు. శోభ యాత్రకు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు. జిల్లా ప్రజలు, యువత పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము, రాజశేఖర్ రెడ్డి, మహా లక్ష్మయ్య, కరుణాకర్, ఆర్.ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, నరసింహ, ఎస్.ఐలు సైదులు, సైదా బాబు, రాజీవ్, సాయిరాం, డి.పి.ఓ సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# గణనాథులకు ప్రత్యేక పూజలు

## మండపాల వద్ద అన్నప్రసాద వితరణలు



నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి పట్టణంలోని 9వ వార్డులో నడింపల్లి పెంటమ్మ ఇంటి వద్ద కొలువైన ఘననాధునికి మాజీ జెడ్పీటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి విజయ్, సంతోషి, పుల్లెంల మురళి, పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి మండలం చౌటబాయి గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో జరిగిన బుధవారం సాయంత్రంగణపతి ప్రత్యేక పూజలో నార్కట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్ పాల్గొనడం జరిగింది. అనంతరం మంజుల మాట్లాడుతూ



వినాయకుడి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, రైతులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామంలో పలు వినాయకుల



విగ్రహాల మంట పాలను నెలకొల్పిన వినాయక విగ్రహాలనుదర్శించుకుని బుధవారం ప్రత్యేక పూజలు పాల్గొనిన చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్. అనంతరం మనోజ్ మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడికి వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు చేయాలని మన ఇండ్లలో మొదటి శుభకార్యాలలో పూజ వినాయకుడికే చేస్తాం కాబట్టి ప్రతి భక్తునికిపై వినాయకుని అనుగ్రహం ఉండాలన్నారు. అనంతరం భక్తులు శాలువాతో సన్మానించినారు.

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణంలో పలు వినాయక మండపాల వద్ద



ప్రత్యేక పూజల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. బుధవారం బీసీ కాలనిలో గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం పాల్గొని వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.

**నేరేడుచర్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక ఎస్ఆర్‌కె రెసిడెన్సీ నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ రవీందర్



ప్రారంభించారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, అపార్టుమెంట్ అధ్యక్షుడు భువనగిరి అంజయ్య, నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ చిత్తనూరు రామకృష్ణ, సోమప్ప ఆలయ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్, రాచకొండ విజయలక్ష్మీ, కొత్త లక్ష్మణ్, ఈగ శ్రీనివాసరావు, కందిబండ హరిప్రసాద్, అరిబండి కిర ణ్‌కుమార్, రావులపల్లి రోశయ్య, ఓరుగంటి భాస్కర్ , నీలా శ్రీనివాస్, జగిని శ్రీనివాస్, రామోంజీ, శ్రీరామ్, సత్యనారాయణ, గరిణె కామేశ్వరరావు, కట్టమూరి మధు, శ్రీరామ్ తరుణ్, వినయ్, ఆదినారాయణ, యడవెల్లి వెంకటరెడ్డి, వేమూరి నరేందర్, కురవెళ్ల రవి పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో గల గణేష్‌నగర్‌లో





గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిశరణ్య దంపతులు గణేష్ మండపం వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్‌లు ప్రారంభించారు.కాగా మహా అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివ చ్చారు.కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,పలువురు మాజీ కౌన్సిలర్లు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** అన్న ప్రసాద వితరణ తెలిపేది ఆకలితో ఉన్నవారికి ఆహారాన్ని అందించే



పవిత్రమైన సేవా అని ఆర్యవైశ్య సంఘం మండల కమిటి అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆర్యవైశ్య సంఘం పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా 8వ రోజు అన్నప్రసాద పోషకులు కామిశెట్టి రాణి-వెంకటేష్ గుప్త దంపతులచే మంటపం ఆవరణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్ గుప్త, సోమవరపు సత్తయ్య, తడకమల్ల శ్రీనివాస్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త కలిసి వితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ కమిటి అధ్యక్షులు పాలడుగు వెంకటేశం, రామాలయ కమిటి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పట్టణ కమిటి అధ్యక్షులు సుర్వి నర్సింహ, మాజీ వార్డు కౌన్సిలర్, సందగళ్ళ విజయ-సతీష్, ఉడుగు రమేష్, చెరుకు లింగస్వామి, విగ్రహ దాత కామిశెట్టి ప్రభాకర్, నాంపల్లి శ్రీను, దాచేపల్లి శ్రీను, దాచేపల్లి విజయ్, దాచేపల్లి రాజు, మర్యాల కనకయ్య, శ్రీను నర్సింహ రాజు, లక్ష్మినారయణ, ఉప్పల కృష్ణ, తాడిశెట్టి వెంకన్న , శోభన్ బాబు, మహి ళలు శ్రీదేవి, రాణి, సుష్మ , రమాదేవి, శైలజ, వెంకటమ్మ, లక్ష్మమ్మ , సంధ్య, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కొండపై కొలువు



దీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో చత్రపతి శివాజీ యూత్ కమిటీ నిర్వహించిన 18వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు వేద పండితులు రాధాకృష్ణ పర్యవేక్షణలో బుధవారం ఎమ్మార్వో సురేష్ కుమార్, రూరల్ సీఐ.పి ఎన్‌డి, ప్రసాద్, ఎస్సై లక్ష్మయ్య, ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి.. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు బుధవారం గుమ్మడెల్లి చిన్న సోమయ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలిశెట్టి వీరయ్య, లింగంపల్లి రవి, నాగాటి సుధీర్ బాబు, లింగంపల్లి లక్ష్మణ్, గుమ్మడెల్లి భరత్, కుర్ర రామస్వామి, షేక్ రహీం, చిట్యాల సైదులు, గుజ్జా శీను, చదుర్ల సాగర్, కిషోర్, అరవింద్, అభిలాష్, మురళి, సాయిరాజు, అనిల్, కందాటి లక్ష్మయ్య, నరేష్.. గ్రామ పెద్దలు చిమట పెద్ద మదర్, గుమ్మడెల్లి పెద్ద సోమయ్య, ఉప్పుతల్ల మహేష్, కుర్ర వెంకన్న, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి మండల కేంద్రంలో బాలాగణేశ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి మహారాజ్ కి 108 ప్రసాదాలను సమర్పించడం జరిగింది.

**చింతపల్లి :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి మాస .మంజుల భాస్కర్ అన్నారు . ఈరోజు మాల్ వీటి నగర్ ఊరే యాదయ్య గార్డెన్ ఎదురుగా ఉన్న మాస భాస్కర్ గెస్ట్ హౌస్ వద్ద రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం భగవంతుడిచ్చిన వరము అని ఆయన అన్నారు. గణపతికి మాస భాస్కర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రుద్ర యూత్ అసోసియేషన్ సభ్యులు వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు మహిళలు వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు. నిమ్మకాయల కనకా రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రుద్ర యూత్ అసోసియేషన్ సభ్యులు కనకా రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న గణపతి మండపాల వద్ద అన్న ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చాకలిశేరిపల్లి , కురుమేడు, చింతపల్లి, గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర్ నగర్, వెంకటేశ్వర కాలేజీ పక్కన, రచ్చబండ దగ్గర, చింతపల్లిలోని వర్తక వ్యాపార సంఘం ఏర్పాటు చేసిన మండపం వద్ద, అదేవిధంగా వివిధ గ్రామాలలో భక్తులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు, ప్రజలు ,మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కురుమేడు గ్రామంలో బడాయి గడ్డ వద్ద ఏర్పాటుచేసిన గణపతికి మాజీ ఎంపీటీసీ కుంభం. శ్వేతా శ్రీశైలం దంపతులు పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు ,యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. తక్కలపెల్లి గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపిటిసి. పొగాకు. శ్రీశైలం దంపతులు, మాజీ సర్పంచ్ అనిత నర్సిరెడ్డి దంపతులు, మాజీ ఉపసర్పంచ్ ఏసు దంపతులు, మల్లప్ప, రామస్వామి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు పై లక్ష కోట్ల అవినీతి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ పై లక్ష కోట్ల అవినీతి జరిగిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. హరీష్ రావు, సంతోష్ రావు అవినీతిపై కవితనే మొదటి ఎవిడెన్స్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పారదర్శకత కోసం సిబిఐకి ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. సీబీఐ ఎంక్వేరీపై అసెంబ్లీ సాక్షిగా అన్నీ పార్టీలు ముక్త కంఠంతో సమర్ధించారని బీజేపీ పార్టీ మాత్రం సమర్ధించలేదని చెప్పారు. బీజేపీ పార్టీ సీబీఐ ఎంక్వేరీ త్వరితగతిన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని

# ఎంపీడీవోకు వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకుల పిలుపు మేరకు బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సిఐటియు మండల కార్యదర్శి వరికుప్పల ముత్యాలు ఆధ్వర్యంలో మునుగోడు మండల అభివృద్ధి అధికారి యుగంధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5న గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల సిఐటియు అధ్యక్షులు పెరుమాళ్ళ రాజు గౌరవాధ్యక్షులు ఎర్రగోని లింగయ్య మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికులకు దుస్తులు, సబ్బులు, బూట్లు, మొదలైన వస్తువులు ఇవ్వాలన్నారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిమల్ల యాదగిరి, కొండోజు సత్యనారాయణ, నందిపాటి జలంధర్, ఎర్ర అరుణ, కొప్పోలు లింగయ్య, సంపూర్ణ, పావని, పెద్దమ్మ, అండాలు, కోసుకొండ నరసింహ, గోవర్ధన్, సింగపంగా సాయిలు, అండాలు, గోపమ్మ, వెంకటమ్మ తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా బుధవారం నిర్వహించారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొని తమ బోధనలో వినూత్న పద్ధతిలో పలు ఉపకరణాలను తయారు చేసుకుని విద్యార్థులకు



ఆసక్తి కరమైన మనసుకు హత్తుకుపోయే రీతిలో అనేక ఉపకరణాలను తమ తమ స్టాళ్లలో ప్రదర్శించారు. అత్యుత్తమ బోధనొపకరణములను ప్రదర్శించిన వారిని జిల్లాలో జరుగబోయే టీఎల్ఎం మేళాకు పంపిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా ఆర్‌డిఓ వి శేఖర్ రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి,ఎంపిడిఓ బి సందీప్, ఎసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధ కుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావు, ఎఎంఓ జాన్ అఫ్జాన్, పాల్గొని మేళను ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులు, ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అధునాతన పద్ధతిలో పరికరాలు డిజిటల్ ఎఐ బోధనతో జరుగుతుందని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని కొనియాడారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, దుర్గయ్య, గిరిధర్ బాబు సత్యనారాయణ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అవాస్తవం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అవాస్తమని వీరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్ మాజీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్ తదితరులు అన్నారు. బుధవారం యాదగిరి గుట్ట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య చేసిన విమర్శలు ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. ఆయన గతంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడుతూ తమపై ఆరోపణ లు చేయడం సరి అయింది కాదని అన్నారు. తాము నాయి బ్రాహ్మణుల వద్ద ఎలాం టి డబ్బులు తీసుకోలేదని అన్నారు. ఆయన చేసిన ఆరోపణలు ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. ఇకముందు ఇలాంటి ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరగనివ్వమని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను నిరూపించాలని అన్నారు. తాము ఎక్కడ ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని స్పష్టం చేశారు. కావాలనే రాజకీయ లబ్ది కోసం బిఆర్ఎస్ నాయకులు తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇకపై వారి ఆరోపణలను ఉపేక్షించేది లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వారి ప్రభుత్వం ఉన్న సమయంలో వీరు ఎన్నో అక్రమాలు చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాగర్‌కు చేరిన బైక్‌యాత్ర




నాగార్జున సాగర్,మేజర్‌న్యూస్: గిన్నిస్ బుక్‌లో చోటు కోసం ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం మీద యాత్ర చేస్తూ బుధవారం నాగార్జునసాగర్‌కు చేరుకున్నారు.కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన దివాకర్‌రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలితప్రాంతాలు సుమారు 806 జిల్లాల మీదుగా రెండేళ్లపాటు రెండు లక్షల కిలోమీటర్ల యాత్రకు సిద్ధపడ్డాడు. 2023 నవంబర్ 1 బెంగళూరులో ప్రారంభమైన తన యాత్ర ఉత్తర భారతదేశంలో పూర్తిగా, దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలను 675 రోజుల్లో 18 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా 89వేల కిలోమీటర్లు ప్రయాణించి బుధవారం ఉదయం నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీకి చేరుకున్నారు. ఒకే దేశంలో అత్యధిక దూరం ప్రయాణించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించి గిన్నిస్ రికార్డు పొందాలన్నది తన ఆశయమని తెలిపారు.

# మోత్కూర్ కిరాణం అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక





మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పట్టణ కిరాణం అసోసియేషన్ నూతన కార్యవర్గమును స్థానిక ఆర్యవైశ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గౌరు సత్యనారాయణ, అధ్యక్షునిగా సోమ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం మోహన్ రెడ్డి, కోశాధికారిగా బుక్క కమలాకర్, ఉపాధ్యక్షులుగా సోమ సందీప్, బుంగపట్ల కృష్ణ, పూల పెద్ది రాజు, సహాయ కార్యదర్శిగా దున్న శ్రీను, బొల్లెపల్లి సీతయ్య, గౌరవ సలహాదా రులుగా గౌరు చంద్రశేఖర్, గౌరు శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా బుర్ర రమేష్, మంచె కుమార్, బీసు సతీష్, బందారు కోటి, దామెర సురేష్, బీసు సోమయ్య, సోమ హరికృష్ణ, దేవాసు మహదేవ్, గౌరు ప్రకాష్, మాశెట్టి వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ కిరాణం అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడనున్నట్లు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో

# తహసిల్దార్‌కు వినతి పత్రం

మునుగోడు, మేజర్‌న్యూస్ : సంయుక్త కిసాన్ మోర్చా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మునుగోడు ఇంచార్జి తహసిల్దార్ నేలపట్ల నరేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం మాట్లాడుతూ పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ పై తీవ్రంగా మండిపడ్డారు. రుణమాఫీ, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పత్తిని ఉత్పత్తి చేస్తున్న భారత దేశం యొక్క సంపద సృష్టికి దోహదపడే రైతులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. అనేక చట్టాలను తీసుకొచ్చి రైతులను క్రమ బద్దంగా మోసం చేయడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. రైతాంగానికి ఆగ్రహాన్ని తెప్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 19 పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందనీ ఫలితంగా దేశ రైతుల ఖర్చులతో పత్తిని దిగుమతి చేసుకోవడానికి 0% సుంకం విధించబడుతుందన్నారు. రాబోవు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అన్ని సంఘాల కూడగట్టుకుని రైతులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి బండమీది యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు బి.లాలు,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, రాంబాబు, సత్తిరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



సూర్య



# నేరడుగొమ్ములో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఒక వరం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతంగా ముందుకు పోతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, నల్గొండ జిల్లా మంత్రులకు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు నియోజకవర్గ ముఖ్య నాయకులకు, మండల నాయకులకు, గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే బాలునాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కమల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య, అధికారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కోట అనసూర్య మృతి బాధాకరం



మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు స్వర్గీయ కోట అనసూర్య దశదిన కర్మ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య సహకారం తో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వట్యావుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమపంగు గోపి, మాజీ వార్డు సభ్యులు జిల్లేపల్లి బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి వినయ్,కోట దానియేలు, రాగిశెట్టి శ్రీను, మాతంగి శోభన్ బాబు, కుటుంబ సభ్యులు బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన మాజీ సీఎల్పీ నేత





హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని రామడుగు గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మందడి సుధాకర్ రెడ్డి తండ్రి మందడి అంజిరెడ్డి నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన, లిమాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పారిశ్రామికవేత్త బైరెడ్డి కోటిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, నిమ్మల లక్ష్మారెడ్డి, జూపల్లి శ్రీనివాసులు, నకిరేకంటి సైదులు మాదిగ, చెరుపల్లి ముత్యాలు, చవ్వాకుల రాజు, ఓట్టికోటి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్ నాయక్,సైదిరెడ్డి, బిక్షం రెడ్డి, యాదయ్య, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, చలకాని శ్రీనివాస్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

మునగాల, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపం చాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని అన్నారు. 2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, పి.నరసయ్య, ఎస్.రఘు, ఎం.ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, మరియమ్మ, విమల, కుమారి, డి.రవి పాల్గొన్నారు.



# యూరియా కొరతను తక్షణమే పరిష్కరించాలి

## - డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్



మునగాల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడువాయి వ్యవసాయ సహకార ప్రాథమిక సొసైటీ ముందు యూరియా కోసం లైన్‌లో నిలబడి ఉన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రోజుల తరబడి సహకార సొసైటీల ముందు లైన్లో నిలబడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నుండి రాత్రి వరకు లైన్లో నిలబడుతూ పడిగాపులు కాస్తూ చెప్పులు,సెల్ ఫోన్లు వస్తువులు పెట్టి అక్కడే పడిగాపులు కాస్తున్న వారికి సరిపడా యూరియాను అందించలేకపోతున్నారని అన్నారు.తాడువాయి సొసైటీ పరిధిలో 13 గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురు చూస్తుంటే రోజుకు రెండు వందలబస్తాల యూరియా వస్తే అందరికీ ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులు ముందస్తు అంచనాలు వేసి సొసైటీలకు యూరియాను పంపిణీ చేయడం లో పూర్తి నిర్లక్ష్యం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయ సీజన్‌లో సకాలంలో యూరియా అందకపోవడం వలన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.వరి పత్తి వేపుగా పెరగాలంటే యూరియా తప్పని సరి పరిస్థితుల్లో అవసరం ఉంటే సకాలంలో అందించకపోవడం వల్ల పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు. గత అనేక రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. యూరియా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలనీ రాష్ట్రానికి రావలసిన తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సకాలంలో యూరియాని అందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బాధ్యతారహితంగా వ్యవహరించకుండా రైతుల పక్షాననిలబడాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలకు రైతాంగం సమస్యలు పట్టకుండా రాజకీయాలకు పరిమితమైతున్నారనీ అన్నారు.కేంద్ర మంత్రులు యూరియాను రాష్ట్రానికి తెప్పించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం మీద విమర్శ చేయడం తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా రైతులు మాతంగి పుల్లయ్య పాపారావు శివరామకృష్ణ వెంకన్న బాలకృష్ణ సైదులు లతోపాటు సొసైటీ పరిధిలోని 13 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఒక సీసీ కెమెరా 100 మంది వ్యక్తులతో సమానమని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. ఈరోజు చింతపల్లి చౌరస్తాలో ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శాంతిభద్ర సమస్యలకు, శాంతిభద్రతలు కాపాడడంలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. త్వరలోనే అన్ని గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## ఎన్ఎస్‌యుఐ పోస్టల్ కార్డు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఎన్ఎస్‌యూఐ తలపెట్టిన "వోటు చోరీ హటావో – ప్రజాస్వామ్యం బచావో" పోస్టల్ కార్డు ఉద్యమంలో భాగంగా, బుధవారం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో రాష్ట్రపతి కి లేఖ రాయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎన్ఎస్‌యుఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ



ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ సహకారంతో ఓటు చోరీ విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఒకే వ్యక్తికి అనేక చోట్ల ఓట్లు ఉండటం వంటి తీవ్రమైన లోపాలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే నిరూపించినప్పటికీ, అధికార యంత్రాంగం దానిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు అనే రాజ్యాంగ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని, వెంటనే ఈ తప్పిదాలను సరిదిద్దాలని, ఓటు చోరీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్రపతికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. "ప్రజాస్వామ్యం బతికే ఉండాలంటే ఓటు హక్కు సురక్షితంగా ఉండాలి. ఓటు హక్కు ప్రధానమైన హక్కు. ఈ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత" అని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యూనుస్, మాజీ దేవరకొండ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ దేవరకొండ టౌన్ వైస్ ప్రెసిడెంట్ పొట్ట ప్రభు, మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఎస్‌యుఐ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ శిక్షణ



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలంలోని ప్రధానోపాధ్యాయులకు స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్–2025 అనే కార్యక్రమం పై స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియాలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి కార్యక్రమ డైరెక్టర్‌గా పాల్గొని కేంద్ర ప్రభుత్వం చేపట్టే, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన విషయాలు ఎస్‌హెచ్‌విఆర్ యాప్ ద్వారా అప్లోడ్ చేసి, అనుముల మండలం ముందంజలో ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించినారు. జడ్పీహెచ్ఎస్ యాచారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగిరెడ్డి జడ్పీహెచ్ఎస్ చలమారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రకాష్ , జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న కార్యక్రమం రిసోర్స్ పర్సన్ మద్దెల ప్రసాద్, సిఆర్‌పిలు పి.శ్రీను, టి.గోవిందు, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మొబైల్ షాప్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



హాలియా, మేజర్‌న్యూస్ : హలియా పట్టణ మొబైల్ షాప్ నూతన కార్యవర్గం హాలియా మొబైల్ షాప్ ఓనర్లు అందరూ సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నామ శివ, ఉపాధ్యక్షులుగా కాంసాని సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గొట్టముక్కల శ్రీనివాస్, కోశాధికారిగా పొట్టుముత్తు సంతోష్ గా ఎన్నిక కావడం జరిగింది, అధ్యక్షుడుగా ఎన్నికైన నామ శివ మాట్లాడుతూ హాలియా సెల్ పాయింట్ అసోసియేషన్ మెంబర్స్ కి ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి వచ్చినట్లయితే తక్షణమే చర్య తీసుకుని న్యాయం చేస్తానని నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, అలాగే మొబైల్ షాప్స్ యజమానులకు తెలియజేయుట, ఎలాంటి సెకండ్ హ్యాండ్ ఫోన్స్ ఆధారం లేకుండా కొనుగోలు చేయరాదని అలాగే ఎవరైనా అనుమానాస్పదంగా ఫోన్ తీసుకొచ్చినట్లయితే ఎస్సై సాయి ప్రశాంత్, సీఐ సతీష్ రెడ్డికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## సీజన్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### నల్గొండ డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పుట్ల. శ్రీనివాస్ గారు పోలేపల్లి పల్లె దవాఖాన, వీటి నగర్ సెంటర్లను ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణి స్త్రీల వివరాలు, హై రిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే మరియు ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు. డెంగ్యూ మరియు మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్‌డిటి కిట్ల నిల్వలను పరిశీలించారు.వాక్సిన్ సెషన్‌ను పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. సెషన్‌కు హాజరైన లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తదుపరి అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి, అందుతున్న సేవల గురించి ఆరా తీశారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా సబ్ సెంటర్ సిబ్బంది అప్రమత్తంగా,ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, దేవరకొండ డా.కళ్యాణ్ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్‌పిటిసి కుటుంబానికి పరామర్శ

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మాజీ జెడ్‌పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ మాతృమూర్తి అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజేశ్వర్ మాతృమూర్తి మృతదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజేష్ పైలెట్, చీర సత్యనారాయణ, చిలువేరు రాజమల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, రామస్వామి,కృష్ణారెడ్డి, రాజు నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పాలన

### – మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో అసమర్ధ పాలన కొనసాగుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మాజీ సిఎం కే సీఆర్ ను బద్నాం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలను ఖండిస్తూ బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కావాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచిన కేసీఆర్‌పై కుట్రలను యావత్ రాష్ట్రం జీర్ణించుకోలేకపోతున్నా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై సిబిఐ విచారణ చేయడం సిగ్గు చేటన్నారు. ఓటుకు నోటు కేసులో పట్టపగలు అడ్డంగా దొరికిపోయిన దొంగ రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై విచారణ అనేది పనికిమాలిన చర్య అన్నారు. అమలు కానీ హామీలు, మోసపూరిత వాగ్ధానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రె ప్రభుత్వంలో గ్రామాల్లోని ప్రజలు గోసపడుతున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారన్నారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారితప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటుందన్నారు.ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా రాష్ట్రంలో లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆశయాల కోసం, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకవెళ్లేందుకు కార్యకర్తలకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే హాస్పటల్ నిమిత్తం రూ.50వేలు, మృతి చెందితే రూ.5లక్షలు వారి కుటుంబానికి అందే విధంగా జన సైనికులకు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కోట్రా గోవర్ధన్, కనకయ్య,జానీపాషా, భార్గవ్, అనిల్, మసూద్ పాషా, బండి ఆది,కరుణాకర్,రాజేష్, బ్రహ్మయ్య, బాలకృష్ణ, శివ,లక్ష్మణ్,శ్రీరామ్ పాల్గొన్నారు.

## మౌలిక సమస్యలను పరిష్కరించాలి

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః గ్రామాల్లో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని ఎర్రగట్టు తండాలో సిపిఎంశాఖ సమావేశం నిర్వహించినంతరం గ్రామాల్లో పేదల సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి టి.స్వామి,నాయకులు గుండు సైదులు, సైదా,రవి,శిరీష, ప్రమీల, శారద, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రతీ బుధవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఇతర ఉన్నత అధికారులు... ప్రజల నుంచి ఫిర్యాధులు స్వీకరించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులను అందరిని ఒక్కదగ్గరకి తీసుకొని వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించే లక్ష్యంగా ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన చౌక ధరల దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో నూతన రేషన్ షాప్ ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్. అనంతరం లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొద్దీ కాలంలోనే పేద ప్రజల కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వం గా పేద ప్రజల మన్ననలు పొందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన నూతన రేషన్ దుకాణం



నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిడమనూరు మండల పరిధిలోని మార్లగడ క్యాంపు లో నూతన రేషన్ దుకాణాన్ని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు యడవల్లి వల్లబ్ రెడ్డిల చొరవతో అభివృద్ధి పథంలో నిడమనూరు మండలం పయనిస్తుందన్నారు. రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షనియమన్నారు. తెలంగాణ రాష్ట్రం లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య, ఉమ్మడి ఆనంద్ రెడ్డి, వల్లపురెడ్డి, నాగేశ్వరావు, బట్ట వెంకటరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

# ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేయాలి



నిడమనూరు, మేజర్‌న్యూస్ : ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేయాలని తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎస్సై ఉప్పు సురేష్, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం పేర్కొన్నారు. నిడమనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈఓ లావూరి వెంకన్న ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్, ఎస్సైలు మాట్లాడుతూ మండలానికి చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి నియోజకవర్గ స్థాయికి పంపాలన్నారు. క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అన్ని సదుపాయాలు సమకూర్చి వారి అభ్యున్నతకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లావూరి వెంకన్న మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆర్థిక చేయడంలో పారదర్శకత పాటిస్తామన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందు జిపి వర్కర్లు ధర్నా




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల అభివృద్ధి కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెమ్మది వెంకటేశ్వర్లు. ధనియాకుల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జిపి వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నెలకు 9.500 రూపాయలు నెల నెల ఇవ్వాల్సి ఉండగా ఆరు నెలలకు ఒకసారి ఇవ్వటంతో జిపి వర్కర్ల జీవన పరిస్థితి కుంటుపడుతుందన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో జానయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, సిఐటియు నాయకులు నకరకంటి నరసయ్య, రణపంగి వెంకన్న, ఎల్లమ్మ, మట్టయ్య, నరేష్ పాల్గొన్నారు.

# జెడ్‌పి సీఈఓ ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండలంలోని అనంతారం సింగారెడ్డి పాలెం గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ సీఈఓ అప్పారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న పశువుల కొట్టాలను.ఇంకుడు గుంటలను. బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి, ఈసీ మహేష్, టీఏలు ఏక స్వామి, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు అఖిల్. సోమయ్య, క్షేత్ర సహాయకులు జ్యోతి, బేగం పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎం ఈ ఓ రవి. తాసిల్దార్ డి.లాల్‌నాయక్, ఎస్సై గోపికృష్ణలు అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్‌లో రెండు రోజులపాటు జరగనున్న అండర్ 14. అండర్ 17. మండల స్థాయి క్రీడలను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. శారీరమైన దృఢత్వాన్ని ఇవ్వడంతోపాటు మానసిక విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. క్రీడల్లో తమ నైపుణ్యతను చాటుకోవచ్చునని అన్నారు. కబడ్డీ, కోకో వాలీబాల్ క్రీడల్లో అనాజిపురం, లింగాల, నాగుల పాటి అన్నారం, పెన్‌పహాడ్, అనంతారం, గాజుల మల్కాపురం గ్రామాలకు చెందిన జడ్పీ హైస్కూల్ టీజీ ఎంఎస్‌కు చెందిన 200 మంది విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఈ క్రీడలు ముగిస్తున్నట్లు మండల నోడల్ ఆఫీసర్ వసు రామ్ నాయక్, ప్రిన్సిపాల్ కోడి లింగయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నివారణ పై గ్రామ కార్యదర్శులు దృష్టి సారించాలి



చిలుకూరు, మేజర్ న్యూస్ : గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణకు గ్రామ కార్యదర్శిలు 100శాతం దృష్టి సారించాలని ఎంపీడీవో గిరిబాబు అన్నారు బుధవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులపై గ్రామాల అభివృద్ధి ఎన్.ఆర్ ఈజీ ఎస్ పై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు పారిశుద్ధ్య నివారణకు కార్యదర్శులు ప్రతిరోజు వార్డుల్లో తిరుగుతూ సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన సూచించారు అలాగే ఉపాధి హామీ నర్సరీలలో మొక్కలను సమర్థవంతంగా నిర్వహించి మొక్కలను నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముఖపాటి నరసింహారావు ఏపీఓ నిర్మల ఈసీలు టిఏలు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం

చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు జిల్లా అధ్యక్షుడుదొడ్డా వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంఖాన్ని రద్దు చేయడాన్ని కాలనీ పత్తిపై సుంకాన్ని తగ్గించడం వలన మనదేశంలో పత్తి పండించే రైతులకు తీవ్రనష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పత్తికి క్వింటాకు మద్దతు ధర రూ 10. 075 పెంచాలని డిమాండ్ చేశారు రైతులకు పూర్తి స్థాయి చేసుకున్న రైతులకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంతహసిల్దార్ ధ్రువ కుమార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో రైతులు యరగాని నాగయ్య కొండ శేషయ్య కొండ పెద్ద వెంకయ్య గంగిరెడ్డి రవీందర్ రెడ్డి దొడ్డ రాంబాబు షేక్ జానీ భూక్యా సక్రు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## చివ్వెంల తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మహాధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు హెచ్చరించారు. బుధవారం చివ్వెంల మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చివ్వెంల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 2 వరకు ప్రజా సమస్యలపై నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని చివ్వెంల తహసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నాచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక సమస్యలతో ప్రజలు బాధపడు తున్నారని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో వరి, పత్తి, పెసర, కూరగాయలు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు రైతాంగం యూరియా కోసం ఎదురుచూస్తుందన్నారు. మూడు నాలుగు రోజులకు ఒకసారి లారీ రావడం మూలంగా లైన్ లో నిలబడ్డ రైతులకు ఒకటి రెండు కట్టల ఏరియా మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేతి వృత్తిదారులు గత ఐదు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని నేటికీ వారికి పింఛన్ ఇవ్వడం లేదన్నారు. గత ఎన్నికల సందర్భంగా పింఛన్లను 2000 నుండి 4 వేలకు, వికలాంగులకు 4000 నుండి 6వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న నీటికి ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు 2500 వెంటనే అమలు చేయాలన్నారు. మోదిన్ పురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లకు లబ్దారులను గుర్తించి ఇవ్వకపోవడంతో ఇండ్లు శిథిలావస్థలోకి చేరాయని అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యం వల్ల చుట్టూ ఉన్న గిరిజన తండాలు, గ్రామాలు కాలుష్యం బారిన పడుతున్నాయని కాలుష్యం వారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను 24 గంటలు వైద్యం అందేల చర్యలు చేపట్టాలన్నారు. మందుల కొరత నివారించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం ద్వారా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం వెంటనే అందించాలన్నారు. సివిల్ సప్లై కార్మికులకు త్రాగునీరు, నీడ, పబ్లిక్ నల్లాలు, విశ్రాంతి గదులు వెంటనే నిర్మించాలన్నారు. ప్రతి సంవత్సరం కూలి రేట్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చివ్వెంల తహసిల్దార్ ప్రకాష్ రావుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బొప్పని సులేమాన్, బచ్చల కూర రామ్ చరణ్, వల్లపు దాసు జానయ్య, కొల్లూరి బాబు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల అమ్మయ్య, నాయకులు యేసు, బుర్రి నవీన్, తురకభద్రయ్య పాల్గొన్నారు.

# ట్రిపుల్‌ఆర్ అలైన్మెంట్ మార్చాలని రైతుల ఆందోళన

సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : ట్రిపుల్‌ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ భూములు కోల్పోతున్న రైతులు తాసీల్థార్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ యెండ్లు తరబడి వ్యవసాయ పై ఆధారంగా జీవిస్తున్నామని ట్రిపుల్‌ఆర్ రోడ్డుకు తమ భూమి తీసుకుంటే రోడ్డున పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రిపుల్‌ఆర్ వలన చిన్న సన్నకార రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. బహిరంగా మార్కెట్ పలుకుతున్న ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని లేకుంటే భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్థార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు దోనూరి నర్సిరెడ్డి, యాదిరెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, పుష్పారెడ్డి చిలువేరు అంజయ్య, నర్రి నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ సభల్లో బిల్లుల ఆమోదించడం పట్ల హర్షం



హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః పంచాయతీరాజ్ చట్ట సవరణ, బిసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కల్పించడం, అట్టి బిల్లులను ఉభయ సభలు ఆమోదించడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా, పిసిసి ప్రతినిధి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే నమ్మకమని, పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీ బిల్లు ఆమోదం మరోసారి నిరూపితమైంద న్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, కమిటీ చైర్ పర్సన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 ఏ సవరించి, అసెంబ్లీ, శాసనమండలిలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం చారిత్రాత్మక నిర్ణయ మన్నారు. బిసి బిల్లును గవర్నర్,రాష్ట్రపతి ఆమోదించాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య,సమ్మెట సుబ్బరాజు, గల్లా వెంకటేశ్వర్లు, పాశం రామరాజు, మన్సూర్‌అలీ, ముశం సత్యనారాయణ,బొడ్డు గోవిందరావు, బెల్లంకొండ వెంకటనారాయణగౌడ్, కోడి ఉపేందర్, రామ్మూర్తి, మోదాల సైదులు, కంకణాల పుల్లయ్య, కస్తాల సైదులు,అంజయ్య పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు




మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః మండలం పరిధిలోని రామాపురం గ్రామంలో గల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. కాగా అంతక ముందు వాలీబాలో పోటీలను ఎంఈవో కె.వెంకటరెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్రీడా పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జడ్‌పిహెచ్‌ఎస్ (రామాపురం), ద్వితీయ జడ్‌పిహెచ్‌ఎస్( మేళ్లచెర్వు), అండర్ -14 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి టిజీటిడబ్ల్యుయుఆర్‌జేసి, ద్వితీయ బహుమతి జడ్‌పిహెచ్(మేళ్లచెర్వు), అండర్ -17 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జడ్‌పిహెచ్‌ఎస్( మేళ్లచెర్వు),ద్వితీయ బహుమతి జడ్‌పిహెచ్‌ఎస్ (రామాపురం), అండర్ -17 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి టీజీటిడబ్ల్యూయు ఆర్‌జెసి (మేళ్లచెర్వు),ద్వితీయ బహుమతి జడ్‌పిహెచ్ ఎస్(మేళ్లచెర్వు) క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ క నబర్చిన క్రీడాకారులకు మెమోంటోలను అందచేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాములు నాయక్,ఫాతిమాభేగం, ప్రభుత్వ,ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు కొండా ఉపేందర్‌రావు,రంగారావు, నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి,బసవయ్య, శ్యామ్,కిరణ్, రవి, వెంకట్,రామాంజ నేయులు, కొట్టె రవీందర్, మధు,రెహనా, నాగేశ్వరరావు,హనుమంత రావు, భాస్కర్‌రావు, బాలాజీ,మద న్‌మోహన్, శ్రీనివాస రావు, చంద్రశేఖర్,జితేందర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## దూడల మధు గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు గొప్ప వరంలాంటిదని జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దూడల మధు గౌడ్ అన్నారు.జైనపల్లి గ్రామానికి చెందిన ఏలిజర్ల శ్యామలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై పలు దవాఖానాల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి అందజేస్తున్నట్లు తెలిపారు.నిరు పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి, మొరిగాడి బాల్ నరసింహ గౌడ్,దంగరి పోశయ్య,సురేందర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, బత్తుల జహంగీర్,శ్రీకాంత్,రవీందర్,దూడల లింగం,పొట్ట మహేష్,మహేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

## పట్టించుకోని అధికారులు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి అక్రమార్కులు జేబులు నింపుకొంటున్నారు. రాత్రి,పగలూ తేడా లేకుండా ఎవరికి భయపడే పనిలేకుండా ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.మండల పరిధి పడమటిసోమారం గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన సర్వే నెంబర్ 57లో మట్టి మాఫియా అక్రమంగా మట్టిని భారీ యంత్రాల సహాయంతో మట్టిని తవ్వి టిప్పర్ల సాయంతో వెంచర్‌లకు,ఇతర స్థలాలకు తరలిస్తున్నారు.కొన్ని నెలలుగా మండలంలో అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పర్యవేక్షించాల్సిన మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్న అక్రమార్కులపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైన సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## - వ్యవసాయ మార్కెట్ కమిటి ఉప చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాధ్యతతో నాణ్యతమైన విద్యాను నేర్పించి, కార్పోరేటు వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటి ఉప చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో ప్రాక్టికల్ గా విద్యను బోధించే పరికరాలను పరిక్షించారు. ఈ మేళా చేత ఉపాధ్యాయులకు పోటితత్వం పెరిగ సత్ఫలితాలు వస్తాయన్నారు. పలువురు టీచర్లను అభినందిచారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఎంఈఓ ఈ గురువారావు, పాఠశాల ప్రదానోపాద్యాయులు భార్గవి, హర్షవర్ధన్, ప్రాథ మిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్





నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి బ్రేక్ పాస్ట్ చేసి వాళ్ళతో కొంత సమయం గడిపి ఏమైనా సమస్యలు ఉంటే తీరుస్తానని హామీ ఇచ్చారు.ప్రిన్సిపాల్ ను మెను వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యా ద్వారానే ప్రపంచంతో పోటీ పడగలమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. తర్వాత ఆయా కాలనీలలో అధికారులతో కలిసి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం,ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడి కక్కడే పరిష్కరించే విధంగా పనిచేస్తున్నామని అన్నారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కమల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య, అధికారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేవస్థాన అభివృద్ధికి పదివేల రూపాయలు ఇచ్చిన సుకేశ్ రెడ్డి



నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలం చిన్నారాయణపురం గ్రామ శివారులో స్వయంగా వెలిసిన వచ్చిన భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ చెంబులింగేశ్వర స్వామి సోమవారం పురస్కరించుకొని శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారికి దేవాలయ ప్రధాన అర్చకుడు సైదాచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి కొరకు నార్కట్ పల్లి వాస్తవ్యులు సామ సుఖేష్ రెడ్డి ధర్మపతి పూర్విజ పదివేల రూపాయలు దేవస్థానానికి అందజేశారు. అనంతరం సుఖేష్ రెడ్డి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల మూడు పిల్లి వాగులో చేపల వేటకు వెళ్లి భువనగిరి పట్టణం 24వ వార్డుకు చెందిన ఎంకర్ల వెంకటేష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. బుధవారం మృతుడి కుటుంభాన్ని పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.5 లక్షల మంజూరు పత్రాన్ని అందజేశారు. అలాగే ఇటీవల చేపల వేటకు వెళ్లి మూడంపల్లి వాగులో మృతి చెందిన భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన ఎస్కే జహంగీర్ కుటుంభాన్ని పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన 5లక్షల రూపాయల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే కుంభం అందజేశారు.

# భూ భారతిలో ప్రజా సమస్యల్ని పరిష్కరించండి

### కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారం దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వీరు మొదట నారసింహ హోమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు దర్శనం ఏర్పాట్లు చేసి అనంతరం వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



# యాదగిరిగుట్ట ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి లక్ష పుష్పార్చన





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో బుధవారం లక్ష్మీ నారసింహస్వామికి ఆలయంలో ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి తెల్లవారు జామునుంచే సుప్రభాత సేవ జరిపారు. అభిషేక పూజలు, అర్చనల అనంతరం స్వామికి దివ్య అలంకారం చేశారు. ఉత్సవమూర్తులను ముఖ మండపంలో అధిష్ఠింపజేశారు. వివిధ రకాల వేదమంత్రాలు, లక్ష నామ స్తోత్రాలు, పారాయణాలు, మంగళ వాయిద్యాలతో లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు జరిపారు. ఆలయ ముఖ మండపంలో ఈ ఉత్సవం ఒక గంట పాటు పాంచారాత్ర ఆగమశాస్త్ర ప్రకారం, ఈవేడుకలు ఆలయంలో జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా వివిధ ప్రాంతాలకు నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కలు చెల్లించుకున్నారు.

# దేవస్థాన శాఖాధిపతులచే సమీక్ష సమావేశం

### ఈవో వెంకట్రావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : బుధవారం కార్యనిర్వహణఅధికారి వెంకట్రావు దేవస్థాన శాఖాధిపతులచే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసియున్నారు. ఇట్టి సమావేశంలో ముఖ్యంగా టెక్నికల్ మేనేజ్మెంట్, రెగ్యులర్ మేనేజ్మెంట్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశములపై చర్చించియున్నారు. ఇందునిమిత్తము త్వరలో సిబ్బంది అందరికీ దశలవారీగా టీటీడీ దేవస్థానమునకు ట్రైనింగ్ నిమిత్తం పంపుటకు నిర్ణయింపబడినది. తిరుపతి దేవస్థానం నందు అమలు పరుచుచున్న క్రౌడ్ మేనేజ్మెంట్, అడ్మినిస్ట్రేషన్ పరముగా అవలంబిస్తున్న విధి విధానాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ఈ క్షేత్రమును కూడా టీటీడీ తరహాలో కంప్యూటరైజేషన్ చేయూచు తీర్చిదిద్దుటకు సంకల్పించబడినది. ఈ దేవస్థానమును టెక్నాలజీ పరముగా మరింత ఆధునీకరణ దశలో అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం వారు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుచున్నారని ఇందు నిమిత్తం మొదలగు సంస్థల సేవలు వినియోగించుకోనున్నట్లు కార్యనిర్వహణఅధికారి పేర్కొన్నారు. దేవస్థానం నందు నెట్‌వర్క్ సమస్య అధికముగా యున్నందున వెంటనే బిఎస్ఎల్ఎన్ వారిని సంప్రదించి సమస్యను వేగవంతముగా పరిష్కరించుటకు ఇ-ఆఫీస్‌ను విస్తృతముగా ఇంప్లిమెంట్ చేయుటకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ వారిని కార్యనిర్వాహణాధికారి ఆదేశించినారు. ఈ సమావేశంలో అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తి, డియో భాస్కర్ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, సహాయ కార్య నిర్వాహణాధికారులు, సిఎస్ఓ, పర్యవేక్షకులు పాల్గొన్నారు.